# ఇండియన్ పాలిటీ

## వార్తల్లోని అంశాలు

**1.** 2016 సెప్టెంబరులో ఏ రాజకీయ పార్టీకి జాతీయ పార్టీ హోదా లభించింది?

1) తృణమూల్ కాంగ్రెస్ 2) సమాజ్‌వాది పార్టీ
3) తెలుగుదేశం పార్టీ 4) ఆమ్‌ఆద్మీ పార్టీ

**2.** ప్రస్తుతం జాతీయ హోదా కలిగిన రాజకీయ పార్టీల సంఖ్య ఎంత?

1) 4 2) 6 3) 7 4) 8

**3.** కిందివాటిలో జాతీయ పార్టీ హోదా కలిగిన రాజకీయ పార్టీలేవి?

ఎ) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, బి.జె.పి, బి.ఎస్.పి
బి) ఎన్.సి.పి, సి.పి.ఐ, సి.పి.ఐ (ఎం)
సి) తృణమూల్ కాంగ్రెస్
డి) తెలుగుదేశం

1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే 4) ఎ, బి, సి మాత్రమే

**4.** కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) భారతదేశంలో రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధమైనవి.
బి) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని 29 (ఎ) సెక్షన్‌ను అనుసరించి ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీలకు గుర్తింపును ఇస్తుంది.
సి) రాజకీయ పార్టీలకు గుర్తులను ఎన్నికల సంఘం కేటాయిస్తుంది.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే
3) బి, సి మాత్రమే 4) ఎ, బి, సి

**5.** కిందివాటిలో మొదటగా ఏర్పడిన ప్రాంతీయ పార్టీ ఏది?

1) డి.ఎం.కె 2) తెలుగుదేశం
3) తృణమూల్ కాంగ్రెస్ 4) ఎ.ఐ.ఎ.డి.ఎం.కె

**6.** కిందివాటిలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు ఏది?

1) చీపురు 2) సైకిల్
3) పూలు, గడ్డి 4) రెండు ఆకులు

**7.** జాతీయ పార్టీగా గుర్తింపు పొందడానికి కావాల్సిన అర్హతలను ఎవరు నిర్ణయిస్తారు?

1) రాష్ట్రపతి 2) సుప్రీంకోర్టు
3) పార్లమెంటు 4) కేంద్ర ఎన్నికల సంఘం

**8.** రాజకీయ పార్టీల స్థాపనకు అవకాశం కల్పిస్తున్న రాజ్యాంగ అధికరణం ఏది?

1) 19 (1) (సి) 2) 19 (1) (ఎ) 3) 19 (1) (బి) 4) 19 (1) (డి)


R-19-5-17

**9.** జతపరచండి.

| జాబితా–1 (రాజకీయ పార్టీ) | జాబితా–2 (ఎన్నికల గుర్తు) |
|---|---|
| ఎ) ఆమ్‌ఆద్మీ పార్టీ | 1. చీపురు |
| బి) ఎ.ఐ.ఎ.డి.ఎం.కె | 2. రెండు ఆకులు |
| సి) సమాజ్‌వాది పార్టీ | 3. సైకిల్ |
| డి) బిజు జనతాదళ్ | 4. శంఖం |

1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**10.** గుర్తింపు చిహ్నాలకు సంబంధించిన ఎన్నికల వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు?

1) ఎన్నికల సంఘం 2) పార్లమెంటు 3) హైకోర్టులు 4) సుప్రీంకోర్టు

**11.** ఒక రాజకీయ పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే?

ఎ) గత చివరి సాధారణ ఎన్నికల్లో లోక్‌సభ స్థానాలకుగానీ, రాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు గానీ, 4 లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో అభ్యర్థులు నిలబడాల్సి ఉంటుంది. పోలై, చెల్లిన వాటిల్లో 6% కంటే తక్కువ కాకుండా ఓట్లను సాధించాలి. అంతేకాకుండా ఏదైనా ఒక రాష్ట్రం లేదా రాష్ట్రాల నుంచి కనీసం నలుగురు అభ్యర్థులు లోక్‌సభకు ఎన్నికై ఉండాలి.

బి) గత చివరి సాధారణ ఎన్నికల్లో లోక్‌సభ మొత్తం (ప్రస్తుతం 545) సీట్లలో కనీసం 2% అంటే 11 సీట్లను గెలుచుకుని ఉండాలి. ఈ అభ్యర్థులు కనీసం మూడు వేర్వేరు రాష్ట్రాల నుంచి ఎన్నిక అవ్వాలి.

సి) కనీసం 4 రాష్ట్రాల్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొంది ఉండాలి.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) సి మాత్రమే
4) ఎ లేదా బి లేదా సి (ఏదైనా)

**12.** గుర్తింపునకు సంబంధించి రాజకీయపార్టీల ఎన్నికల గుర్తులు, రిజర్వేషన్, కేటాయింపుల ఆదేశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పుడు జారీచేసింది?

1) 1968 2) 1978 3) 2009 4) 2013

**13.** కిందివారిలో 2016, ఏప్రిల్ 25న రాజ్యసభకు నామినేట్ అయిన బాక్సింగ్ క్రీడాకారిణి ఎవరు?

1) సానియా మిర్జా 2) గుత్తా జ్వాల 3) పి.వి. సింధు 4) మేరీకోమ్

**14.** ఎంతమంది వ్యక్తులను రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు?

1) 8 2) 10 3) 12 4) 15

**15.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) అధికరణం 80(3) ప్రకారం రాష్ట్రపతి వ్యక్తులను రాజ్యసభకు నామినేట్ చేస్తారు.

బి) సాహిత్యం, కళలు, సైన్స్, సామాజికసేవ లాంటి రంగాల్లో విశిష్ట సేవలను అందించిన వారిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు.

సి) రాజ్యసభ సభ్యుల పదవీకాలం 6 సంవత్సరాలు.

1) ఎ, బి మాత్రమే
2) బి, సి మాత్రమే
3) ఎ, సి మాత్రమే
4) ఎ, బి, సి

www.eenadupratibha.net

**16.** కింది ఏ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన సభ్యులను గవర్నర్ శాసనమండలికి నామినేట్ చేస్తారు?

ఎ) సాహిత్యం, కళారంగం
బి) సైన్స్ (శాస్త్ర విజ్ఞానం)
సి) సామాజిక సేవ
డి) సహకార రంగం

1) ఎ, బి, సి  2) ఎ, సి, డి  3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి

**17.** జతపరచండి.

| **జాబితా-1** (అంశం) | **జాబితా-2** (స్వీకరించిన దేశం) |
|---|---|
| ఎ) రాజ్యసభకు 12 మంది సభ్యుల నామినేషన్ | 1) ఐర్లాండ్ |
| బి) రాజ్యసభ సభ్యుల ఎన్నిక విధానం | 2) దక్షిణాఫ్రికా |
| సి) స్పీకర్ | 3) బ్రిటన్ |
| డి) గవర్నర్ నియామకం | 4) కెనడా |

1) ఎ-1, బి-2, సి-3 డి-4  2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-3, డి-4  4) ఎ-4, బి-2, సి-3, డి-1

**18.** రాజ్యసభ సభ్యుల సంఖ్యను ఎవరు నిర్ణయిస్తారు?

1) రాష్ట్రపతి  2) ప్రధానమంత్రి  3) ఉపరాష్ట్రపతి  4) పార్లమెంటు

**19.** ప్రస్తుతం రాజ్యసభ సభ్యుల సంఖ్య (ఖాళీలతో కలుపుకుని) ఎంత?

1) 245  2) 250  3) 255  4) 260

**20.** రాజ్యసభలో సీట్ల కేటాయింపును ఏ షెడ్యూల్ తెలుపుతుంది?

1) 3వ  2) 4వ  3) 5వ  4) 6వ

**21.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) రాష్ట్రపతి ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది.
బి) రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఒకసారి లోక్‌సభ సెక్రటరీ జనరల్, మరోసారి రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు.
సి) రాబోయే రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా లోక్‌సభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు.

1) ఎ, సి మాత్రమే  2) ఎ, బి మాత్రమే  3) బి, సి మాత్రమే  4) ఎ, బి, సి

**22.** ప్రస్తుత లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఎవరు?

1) అనూప్ మిశ్రా  2) శశికాంత్ శర్మ
3) సంషేర్ కె. షరీఫ్  4) ప్రదీప్ కుమార్ సిన్హా

**23.** ఇటీవల (2017, ఏప్రిల్ 11)న ఆవిష్కరించిన 'మాతోశ్రీ' పుస్తక రచయిత ఎవరు?

1) సుమిత్రా మహాజన్  2) సుష్మాస్వరాజ్  3) మేనకా గాంధీ  4) మమతా బెనర్జీ

**24.** ప్రస్తుత రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఎవరు?

1) సంషేర్ కె. షరీఫ్  2) శశికాంత్ శర్మ
3) అనూప్ మిశ్రా  4) ప్రదీప్ కుమార్ సిన్హా

**25.** 2016, ఫిబ్రవరి 3న మరణించిన లోక్‌సభ మాజీ స్పీకర్ బలరామ్ జక్కర్...

ఎ) అత్యధిక కాలం స్పీకరుగా పనిచేశారు. మధ్యప్రదేశ్ గవర్నర్‌గా కూడా పనిచేశారు.

బి) 7, 8 లోక్‌సభలకు స్పీకరుగా పనిచేశారు.

సి) ప్రజలు, పార్లమెంటు, పాలన (people, parliament, administration) గ్రంథాన్ని రచించారు.

1) ఎ, బి మాత్రమే  బి) ఎ, సి మాత్రమే  3) ఎ మాత్రమే  4) ఎ, బి, సి

**26.** 2016, మార్చి 4న మరణించిన లోక్‌సభ మాజీ స్పీకర్ (11వ) పి.ఎ. సంగ్మాకి సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) 2012 రాష్ట్రపతి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున ప్రస్తుత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీపై పోటీచేసి ఓడిపోయారు.

బి) 2013లో నేషనల్ పీపుల్స్ పార్టీ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు.

సి) ఈయన మేఘాలయా ముఖ్యమంత్రిగా పనిచేశారు.

డి) మరణానంతరం ఈయనకి 2017లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్‌ను ప్రకటించింది.

1) ఎ, బి మాత్రమే  2) ఎ, సి మాత్రమే  3) బి, డి మాత్రమే  4) ఎ, బి, సి, డి

**27.** 2016, జనవరి 17న మరణించిన సిక్కిం మాజీ గవర్నర్ ఎవరు?

1) పి. రామారావు  2) రామ్‌లాల్  3) ఉజ్జన్‌సింగ్  4) పద్మజానాయుడు

**28.** 2016, సెప్టెంబరు 12న తొలగించిన అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ ఎవరు?

1) పి. రామారావు  2) కర్జన్

3) జ్యోతి ప్రసాద్ రాజ్ కోవా  4) నజ్మా హెప్తుల్లా

**29.** గవర్నరును తొలగించే అధికారం ఎవరికి ఉంటుంది?

1) ప్రధానమంత్రి  2) రాష్ట్రపతి  3) ముఖ్యమంత్రి  4) కేంద్ర హోంశాఖ

**30.** జతపరచండి.

| **జాబితా-1 (రాష్ట్రం)** | **జాబితా-2 (నూతన గవర్నర్)** |
|---|---|
| ఎ) మణిపూర్ | 1. నజ్మా హెప్తుల్లా |
| బి) పంజాబ్ | 2. వి.పి. సింగ్ బద్నోర్ |
| సి) అసోం | 3. ఎం.డి. భన్వారీలాల్ |
| డి) తమిళనాడు | 4. సి.హెచ్. విద్యాసాగర్ రావు (అదనపు బాధ్యత) |

1) ఎ-1, బి-2, సి-3, డి-4  2) ఎ-1, బి-2, సి-4, డి-3

3) ఎ-2, బి-1, సి-3, డి-4  4) ఎ-2, బి-1, సి-4, డి-3

**31.** ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఒక వ్యక్తి ఒకటి కన్నా ఎక్కువ రాష్ట్రాలకు గవర్నరుగా వ్యవహరించవచ్చు?

1) 6వ రాజ్యాంగ సవరణ చట్టం 1956  2) 11వ రాజ్యాంగ సవరణ చట్టం 1961

3) 7వ రాజ్యాంగ సవరణ చట్టం 1956  4) 12వ రాజ్యాంగ సవరణ చట్టం 1961

**32.** సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) అధికరణం 153 ప్రకారం గవర్నర్ రాష్ట్రాధిపతి.

బి) గవర్నరుగా నియామకం కావడానికి 35 సంవత్సరాలు ఉండాలి.

సి) గవర్నర్ పదవీకాలాన్ని పొడిగించే అధికారం రాష్ట్రపతికి ఉంది.

1) ఎ, బి మాత్రమే  2) ఎ, సి మాత్రమే  3) బి, సి మాత్రమే  4) ఎ, బి, సి

**33.** జతపరచండి.

| జాబితా–1 (రాష్ట్రం) | జాబితా–2 (నూతన ముఖ్యమంత్రి) |
|---|---|
| ఎ) ఉత్తర్‌ప్రదేశ్ | 1. మనోహర్ పారికర్ |
| బి) ఉత్తరాఖండ్ | 2. త్రివేంద్రసింగ్ రావత్ |
| సి) పంజాబ్ | 3. అమరేందర్ సింగ్ |
| డి) గోవా | 4. యోగి ఆదిత్యనాథ్ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-2, సి-3, డి-1
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**34.** జతపరచండి.

| జాబితా–1 (రాష్ట్రం) | జాబితా–2 (నూతన ముఖ్యమంత్రి) |
|---|---|
| ఎ) మణిపూర్ | 1. బీరెన్‌సింగ్ |
| బి) తమిళనాడు | 2. పళనిస్వామి |
| సి) నాగాలాండ్ | 3. లీజిత్సు |
| డి) గుజరాత్ | 4. విజయ్ రూపానీ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-4, బి-1, సి-3, డి-2

**35.** ఏ అధికరణం ప్రకారం గవర్నర్ ముఖ్యమంత్రిని నియమిస్తాడు?

1) 164(1) 2) 163(2) 3) 167(3) 4) 166(3)

## జవాబులు

1-1; 2-3; 3-4; 4-3; 5-1; 6-3; 7-4; 8-1; 9-4; 10-1; 11-4; 12-1; 13-4; 14-3; 15-4; 16-4; 17-1; 18-4; 19-1; 20-2; 21-4; 22-1; 23-1; 24-1; 25-4; 26-4; 27-1; 28-3; 29-2; 30-1; 31-3; 32-4; 33-2; 34-1; 35-1.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**

www.eenadupratibha.net